ఆరోగ్య సురక్ష సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌ల్లో అధునాతమైన వైద్య సేవలు అందుతున్నాయని, నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కీర్తి చేకూరి అన్నారు. మంగళవారం నగరపాలక సంస్థ పరిధిలోని శారదా కాలని వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో డిప్యూటీ మేయర్లు వనమా బాలవజ్రబాబు, షేక్ సజీలా, ప్రజా ప్రతినిధులు, అధికారులతో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌ను పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ ఏఎన్ఎం, వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి అనా రోగ్య బాధితులను గుర్తించి క్యాంప్ గురించి అవగాహన కల్గించాల న్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకురాలు నూరి ఫాతిమా, డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, ఎంహెచ్ఓ డాక్టర్ భాను ప్రకాష్, కార్పొరేటర్ ధూపాటి వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ స్కీం ఎదుట జనసేన నిరసన

విశాలాంధ్ర-తాడేపల్లి : ఉండవల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఎదుట మంగళవారం జనసేన పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, ఉండవల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ముందుగా లిఫ్ట్ ఇరిగేషన్ పరిశీలించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సామల నాగేశ్వరరావు మాట్లాడుతూ పంపింగ్ స్కీమ్‌కి అధికారులు కరెంటు నిలిపివేయడం దారుణమన్నారు. సుమారు 300 ఎకరాల పొలం సాగుబడిలో ఉందని మోటర్లు ఆడక ఫైర్లు ఎండిపోయే దశలో ఉన్నాయని, దీనివల్ల రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని అన్నారు. తక్షణమే పంపింగ్ స్కీమ్‌కు కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతులతో కలిసి పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. బడే కోమలి, చవ్వాకుల కోటేశ్ బాబు, చీరాల లాల్ చంద్, గంజి రమేష్, సింగంశెట్టి చాముండేశ్వరిదేవి, అమ్మిశెట్టి సురేష్, మున్నా, శ్రీనివాసరావు, సిగిరిశెట్టి రాజా, రమేష్, షేక్ బసూరి, బాబా శంకర్, నాగేంద్రబాబు, సురేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

'సుమేధ హైస్కూల్'లో బాలోత్సవ్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్థానిక ఎన్జీవోస్ కాలనీలోని సుమేధ హైస్కూల్‌లో బాలోత్సవ్-6ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన 20వ వార్డు కార్పొరేటర్ పడాల సుబ్బారెడ్డి, నేషనల్ గ్రీన్ కోర్ కో-ఆర్డినేటర్ తిరుపతి రెడ్డి బెలూన్లు ఎగురవేసి ప్రారంభించారు. అనంతరం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ బాలల దినోత్సవాన్ని నెలరోజుల ముందు నుంచి ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డిని అభినందించారు. అనంతరం పడాల సుబ్బారెడ్డి మాట్లాడుతూ బాలల శారీరక, మానసిక వికాసానికి క్రీడలు దోహదపడతాయన్నారు. బాలోత్సవంలో లిటరరీ, కల్చరల్, స్పోర్ట్స్, గేమ్స్ విభాగాలలో 32 ఈవెంట్స్ కండక్ట్ చేసి 2500 బహుమతులు ఇవ్వబోతున్నామని స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

లారీ బోల్తా... తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర-తుళ్లూరు : మల్కాపురం నుంచి ఐయినవోలు వెళ్లే మార్గంలో లైట్ వెయిట్ బ్రిక్స్ తీసుకెళుతున్న లారీ రోడ్డు సరిగా కనిపించకపోవడంతో మలుపు వద్ద బోల్తా పడిందని స్థానికులు తెలిపారు. వీధి దీపాలు లేకపోవడం, పొగ మంచు కారణంగా మంగళవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. బి అండ్ బి కన్స్ట్రక్షన్ వారికి ఈ బ్రిక్స్ తీసుకువెళ్తున్న సమయంలో బోల్తా పడినట్లు డ్రైవర్ తెలిపారు.

దర్గాలో చాంద్ బాషా ప్రార్థనలు

విశాలాంధ్ర-పెదకాకాని : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ మంగళవారం పెదకాకానిలోని బాజీ బాబా దర్గాలో కదిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ బాషా ఆధ్వర్యంలో దువా జరిగింది. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అరెస్టు దారుణమని, ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండా గత 32 రోజుల నుంచి కావాలని వేధిస్తున్నారని చెప్పారు. రాబోయే రోజుల్లో జగన్ అంతకు అంతా చెల్లించకతప్పదన్నారు. ఈ కార్యక్రమంలో గోనుగుంట్ల కోటేశ్వరరావు, బందారు హుస్సేన్ రావు, పానుగోటి శ్రీనివాసరావు, హాజీ షేక్ హుసేన్ భాష, ఎంఎం బేగ్, ఏ ఇందిరా ప్రియదర్శిని, వెన్నెల, పాలడుగు వరలక్ష్మి, పాతర్ల రమేష్, మొహమ్మద్ ఇబ్రహీం, ఎక్స్ కౌన్సిలర్ శంకర, హైదర్ తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరికి చేరుకున్న ఢిల్లీ మహారాష్ట్ర జట్లు

విశాలాంధ్ర-మంగళగిరి : క్రికెట్ స్టేడియంలో ఈ నెల 12 నుంచి 20వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు మంగళగిరి, మూలపాడులోని క్రికెట్ స్టేడియంలలో బీసీసీఐ అండర్-19 పురుషుల అంతర్ రాష్ట్ర క్రికెట్ టోర్నీ నిర్వహించేందుకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందులో భాగంగానే మంగళవారం ఢిల్లీ, మహారాష్ట్ర జట్లు మంగళగిరి స్టేడియంకు చేరుకున్నాయి. ఆయా రాష్ట్రాలకు చెందిన జట్ల కెప్టెన్లు ఆర్.వఘెలా, కిరణ్ కార్మెల్, చీఫ్ కోచ్‌లు జస్వంత్ రాయ్, అజయ్ చవాన్ పర్యవేక్షణలో మంగళగిరి స్టేడియంలో ప్రాక్టీస్ ముమ్మరంగా నిర్వహించారు. అదేవిధంగా హైదరాబాద్, ఉత్తరాఖండ్, మేఘాలయ, బెంగాల్ రాష్ట్రాలకు చెందిన జట్లు మూలపాడులోని స్టేడియంలో ప్రాక్టీస్ చేశారు.

న్యూ ప్యారడైజ్ బిర్యాని పాయింట్ ప్రారంభం

విశాలాంధ్ర-మంగళగిరి : పట్టణంలోని గౌతమ బుద్ధ రోడ్డు కొత్త బస్టాండ్ వద్ద కట్టెపోగు ఉదయ భాస్కర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ ప్యారడైజ్ బిర్యాని పాయింట్‌ను మాజీ మంత్రి, గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డొక్కా మాట్లాడుతూ తక్కువ ధరలతో నాణ్యమైన ఆహారాన్ని పేదలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, వైసీపీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గంజి చిరంజీవి, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, చైర్మన్ లిడ్ క్యాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్, రెల్లి కార్పొరేషన్ చైర్మన్ వద్దాది మధుసూదన్ రావు, ఎస్సీ కమీషన్ మెంబర్ కట్టెపోగు బసవరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మునగాల మల్లేశ్వరరావు, పట్టణ వైసీపీ అధ్యక్షులు ఆకురాతి రాజేష్, ఆంధ్రప్రదేశ్ మాదిగ దండోర రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరావు, ఏపీ అమరావతి రాజధాని ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మల్లవరపు నాగయ్య మాదిగ, వైసీపీ సీనియర్ నాయకులు ఈపూరి ఆదాము, గుంటూరు జిల్లా వైసీపీ అత్తోట జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జంగాల అజయ్‌కుమార్, కోట మాల్యాద్రి

మల్లయ్యలింగం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

వీరత్వానికి, ధీరత్వానికి నిదర్శనం 'మల్లయ్యలింగం'

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు : కామ్రేడ్ మల్లయ్యలింగం వీరత్వానికి, ధీరత్వానికి నిలువెత్తు నిదర్శనమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ అన్నారు. ఆయన 51వ వర్ధంతి సభ పెదకాకాని రోడ్డులోని మల్లయ్యలింగం స్థూపం వద్ద మంగళవారం జరిగింది. సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన జంగాల మాట్లాడుతూ మల్లయ్యలింగం గుంటూరు నగరంలో, జిల్లాలోనే కాక రాష్ట్రవ్యాప్తంగా అనేక సంఘాలను స్థాపించి కార్మికోద్యమ నేతగా ఎన్నో వీరోచిత పోరాటాలకు నాయకత్వం వహించారని గుర్తుచేశారు. లింగం ఎక్కడ ఉంటే అక్కడ సంఘం ఏర్పడుతుందనే నానుడి ఆ రోజుల్లో ఉండేదన్నారు. గుంటూ రు నగరంలో అసంఘటితంగా ఉన్న కార్మికవర్గాన్ని సంఘటితపరచి పొగాకు కార్మిక సంఘంతో పాటు మున్సిపల్ వర్కర్స్ యూనియన్, జూట్‌మిల్ వర్కర్స్ యూనియన్ తదితర సంఘాల హక్కుల సాధన కోసం నిరంతరం ఉద్యమాలు నడిపిన పోరాట సారథి అని కొనియాడారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మల్లయ్య లింగంకు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సూచించినా 'కాకిలా కలకాలం బతికే కన్నా-ప్రజల కోసం ఒక్కరోజైనా బతకటం మిన్న' అని చెప్పి తుది శ్వాస విడిచే వరకు పోరుబాట నడిచిన స్ఫూర్తిదాత మల్లయ్య లింగం అన్నారు. నేటి రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై ఉందని, మల్లయ్యలింగం అందించిన స్ఫూర్తితో అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని, అదే మల్లయ్యలింగంకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. కోట మాల్యాద్రి మాట్లాడుతూ ఒకవైపు కార్మిక సంఘాల ఉద్యమాలు నిర్వహిస్తూనే మరొవైపు నగరం లోని ప్రజా సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలకు మల్లయ్యలింగం నాయకత్వం వహించారని గుర్తుచేశారు. ఆయన అందించిన స్ఫూర్తితో కార్మిక సంఘాలతో పాటు పార్టీని బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ నగర గౌరవాధ్యక్షులు జి.సురేష్ బాబు మాట్లాడుతూ మల్లయ్యలింగం నడిపిన పోరాటం నేటికి ఉద్యమకారులందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం ప్రజానాట్య మండలి రాష్ట్ర నాయకులు పులి సాంబశివరావు, నగర అధ్యక్షులు చెవుల పున్న య్యలు తమ గళంతో సభికులను ఉత్తేజపరిచారు. తొలుత స్థూపం వద్ద మల్లయ్యలింగం చిత్రపటానికి నివాళులర్పించారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు, సీపీఐ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, రావుల అంజిబాబు, లక్ష్మీ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చల శివాజీ, గుంటూరు కళాపరిషత్ కార్యదర్శి బండ్ల పూర్ణ, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పుప్పాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సభకు హాజరైన సీపీఐ నాయకులు, కార్యకర్తలు

కార్మిక సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం

విశాలాంధ్ర-మంగళగిరి : కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆటో కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సీఎం కార్యాలయ ముట్టడికి మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు. ఆటో వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సీఎం కార్యాలయాన్ని ముట్టడికి వెళ్తారనే సమాచారంతో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందం బ్రహ్మేశ్వరరావులను ముందస్తు చర్యల్లో భాగంగా పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆటో కార్మిక సంక్షేమ సంఘం బోర్డు ఏర్పాటు చేయమంటే నాయకులను అరెస్ట్ చేయడం దుర్మార్గమని రాష్ట్రంలో అప్రజాస్వామిక వ్యవస్థ నడుస్తుందని అన్నవరపు ప్రభాకర్ మండిపడ్డారు. ఆటో కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటుకు ఎన్నికల్లో హామీ ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సమస్యలను గాలికి వదిలేసి బటన్‌ను నొక్కుతూ కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. సీఎం కార్యాలయ ముట్టడికి పిలుపునిస్తే నాయకులను అక్రమ అరెస్టులు... గృహనిర్బంధాలకు గురిచేస్తూ అనేక ఇబ్బందులు పెడుతున్నారని మండిపడ్డారు. అప్రజాస్వామికంగా జీవోలు తెచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. తక్షణమే జీఓలు రద్దుచేసి ఆటో వర్కర్స్‌కి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందం బ్రహ్మేశ్వరరావులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సమస్యల మీద దృష్టి పెట్టకుండా కార్మికులను నానా ఇబ్బందులకు గురి చేస్తూ బడా కార్పొరేటర్లకు మాత్రం రాష్ట్ర సంపాదన మొత్తం దోచిపెడుతుందని మండిపడ్డారు.

ఉర్దూ పాఠశాల విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర-గుంటూరు : ఉర్దూ పాఠశా లలో చదివే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని సర్వ శిక్ష రాష్ట్ర ఉర్దూ పరిశీలకులు షేక్ అబ్దుల్ ఘని అన్నారు. నులకపేటలోని మండల పరిషత్ ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలను మంగళ వారం సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించారు. ఎఫ్ఏ 2 ప్రశ్నాపత్రాలను పరిశీలించారు. పాఠశాల భౌతిక వసతులు, విద్యార్థుల హాజరు, జీవీకే తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు బోధించే తీరును విద్యార్థులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రాథమికోన్నత పాఠశాలను ఉర్దూ ఉన్నత పాఠశాలగా చేయాల్సిన అవసరం ఉందని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని డీఐ ఖాసింతో అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే అన్ని వర్గాల విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా పాఠశాలల్లో నాడు-నేడు, అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, విద్యా దీవెన, విద్యా కానుక, విదేశీ విద్య, వసతి దీవెన వంటి వివిధ పథకాలతో వాటి రూపురేఖలు పూర్తిగా మార్చి వేశారని అన్నారు. దాతలు తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణు గోపాల స్వామి రెడ్డి, గుంటూరు జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి, జేసీఎస్ కన్వీనర్ ఈదుల ముడి డేవిడ్ రాజు 12 కుర్చీలను పాఠశాలకు అందచేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ప్రజలకు ఎంతో మేలు

విశాలాంధ్ర, తెనాలి : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. వైఎస్సార్ సిపి పరిపాలనలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల వారికి పార్టీలకతీతంగా సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. చినరావూరులో మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. జనరల్ ఓపి 176 మంది, సర్జరీ ఓపి 98మంది, ఫిజీషియన్ ఓపి 82మంది, ఆఫ్తమలజి ఓపి 181మందిని పరీక్షించి మందులను అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యం.జశ్వంతరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, కఠారి వెంకటేశ్వరరావు, కుర్రాసుజాత, కొర్రా యశోదలక్ష్మి, హెల్త్ ఆఫీసర్ కారుమూరు హెలెన్ నిర్మల, వైసిపి నాయకులు తాడిబోయిన రమేష్, దుబాబ్ బాబు, డిప్యూటీ డిఎంహెచ్ఓఈ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు. తెనాలిలో 12,13వ వార్డులలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శివకుమార్ పాల్గొని వైద్యసిబ్బందికి తగిన సలహాలు ఇచ్చారు.

ఇస్కఫ్ నేషనల్ కాన్ఫరెన్స్‌లో జిల్లా ప్రతినిధులు

విశాలాంధ్ర, తెనాలి : విశాఖపట్నంలో ఈ నెల 7,8,9 తేదీలలో జరిగిన ఇస్కఫ్ నేషనల్ కాన్ఫరెన్స్‌లో గుంటూరు జిల్లా ప్రతినిధులు పాల్గొని సాంస్కృతిక సమాలోచనలు, పాటలతో ప్రతినిధుల అభినందనలు అందుకున్నారు. విశాఖలో ఇస్కఫ్ జాతీయ సభలకు గుంటూరు జిల్లా నుండి 8మంది ప్రతినిధులకు జాతీయ కమిటి అవకాశం కల్పించింది. శ్రీదేవి, బెజ్జంకి నాగమణి, బొల్లిముంత అనూష, రెడ్డి వెంకటేశ్వరరావు, బొల్లిముంత కృష్ణ, శ్రీకాంత్, చెన్నకేశవ, విజయసారధి పాల్గొన్నారు. జాతీయ హరికథా భాగవతారిణి నాగమణి భారతదేశ సమగ్రత, శాంతి, సౌభాగ్యాలతో వెలసిల్లాలని గేయాలను మృధుమధురంగా గానం చేశారు. సదస్సులో బొల్లిముంత కృష్ణ మాట్లాడుతూ ఇస్కఫ్ కార్యక్రమాలు మరిన్ని ప్రాంతాలకు విస్తరింపజేసేందుకు తమవంతు కృషి చేస్తానన్నారు. మేధావులు, అభ్యుదయ వాదులు, ప్రగతిశీల కవులు, రచయితలు, కళాకారులు, మహిళలు, యువతీయువకులు, విద్యార్థులు, అన్ని వర్గాల వారిని ఇస్కఫ్‌లో చేర్పించేందుకు అందరూ కృషి చేయాలని గుంటూరు జిల్లా శాఖ సభ్యులు అందుకు నిర్విరామ కృషి చేస్తారని చెప్పారు. జాతీయ అధ్యక్ష కార్యదర్శులు భానుదేవదత్తా, విజయకుమార్ పడిహారిలు బృందాన్ని అభినందించారు.

చంద్రబాబు విడుదల కావాలని వ్రత పూజలు

విశాలాంధ్ర-పొన్నూరు : మాజీ సీఎం చంద్రబాబు నాయుడు త్వరగా విడుదల కావాలని పొన్నూరు మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆ పార్టీ శ్రేణులతో కలిసి జీబీసీ రోడ్డులోని శ్రీ శ్రీ శ్రీ విగ్నేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలు నిర్వహించారు. చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులు త్వరగా తొలగిపోవాలని సైకో పోవాలి, సైకిల్ రావాలి అంటూ ప్రత్యేక పూజలు చేశారు. పట్టణ, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వలంటీర్లతో కత్తెర సమావేశం

విశాలాంధ్ర-తుళ్లూరు : మండల వలంటీర్లతో మంగళవారం గుంటూరు జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా సమావేశం అయ్యారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' అనే కార్యక్రమం గురించి వివరించారు. ప్రజల్లోకి వెళ్ళి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గూర్చి తెలియజేయాలని చెప్పారు. నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, మండలంలోని వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారమే భోజనం అందించాలి

విశాలాంధ్ర-పొన్నూరు : విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారమే నాణ్యమైన భోజనాన్ని అందించాలని పొన్నూరు ఎంఈఓ-2 శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉప్పరపాలెం, పెద్దపాలెం గ్రామాలలోని పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం మధ్యాహ్నం భోజనం పరిశీలించి విద్యార్థులకు తయారుచేసిన భోజనాన్ని రుచి చూచి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆటపాటలతో కూడిన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

కృపమ్మ కుటుంబానికి రూ.10 లక్షల చెక్కు అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : ఈ నెల 6వ తేదిన తాడేపల్లిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో దురదృష్టవశాత్తుతో మరణించిన ఆశా వర్కర్ రేపూడి కృపమ్మ కుటుంబ సభ్యులకు మంగళవారం తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు రూ.10 లక్షల చెక్కును అందజేసారు. జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ సుమారు మధ్యాహ్నం 2.30 గంటలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సందర్భంగా ఆశా వర్కర్ రేపూడి కృపమ్మ అస్వస్థకు గురైనందున, అక్కడి డాక్టర్లు పరీక్షించి విజయవాడ జనరల్ హాస్పిటల్‌కు పంపిన సందర్భంలో మార్గమధ్యంలోనే దురదృష్టవశాత్తు మరణించడం జరిగిందన్నారు. వెంటనే ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం దృష్టికి తీసుకురావడం జరిగిందని, అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే స్పందిస్తూ కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించాలని ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వారి కుమారుడు రేపూడి అనిల్ కుమార్, కుమార్తె రేపూడి అనిత కమల ప్రియకు రూ.10 లక్షల చెక్కును అందించడం జరిగిందని అన్నారు. కుమార్తె అర్హత వారి సమ్మతి తెలిపినట్లైతే ఆశా వర్కర్‌గా ఉద్యోగ నియామకం చేయాలని భావిస్తునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి-తాడేపల్లి మునిసిపల్ కమీషనర్ శారద దేవి, తాడేపల్లి తహశీల్దార్ నాగిరెడ్డి, సీపీఐ నాయకులు తుడిమెల్ల వెంకటయ్య, సీపీఎం నాయకులు బూరగ వెంకటేశ్వరరావు, వేముల దుర్గారావు, వైసీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల్ స్వామి, ఈదులముడ్డి డేవిడ్ రాజు, ముదిగొండ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడితోనే మానసిక సమస్యలు: డా॥హరిమానస

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఒత్తిడి వలనే 70శాతం మానసిక సమస్యలు వస్తున్నాయని అనేక ఆరోగ్య సర్వేలు వెల్లడిస్తున్నాయని కాటూరి మెడికల్ కాలేజీ మానసిక వైద్యురాలు డాక్టర్ హరి మానస తెలిపారు. ప్రారంభ దశలో ఒత్తిడిని అదుపు చేయలేకపోతే అది ముదిరి డిప్రెషన్‌కి దారితీస్తోందని హెచ్చరించారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో జరిగిన 'మానసిక ఆరోగ్య వారోత్సవాలు' ముగింపు కార్యక్రమం మంగళ వారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి ఆధునిక జీవన శైలిలోని పరిస్థితులు మనిషిని టెన్షన్‌లోకి నెట్టివేస్తున్నాయని, ఉదయం మేల్కొన్నప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కుటుంబ సభ్యు లతో గడపలేని దయనీయ స్థితిలో ఉన్నారని, తమ సమస్యల పరిష్కారం కోసం ప్రతి వ్యక్తి పాజిటీవ్ దృక్పథం అలవర్చుకోవాలని సూచించారు. సమస్యను భూతద్ధంలో చూసే ధోరణిని విడనాడాలని, సమస్యను అన్ని కోణాల నుంచి విశ్లేషిస్తే పరిష్కారం దొరకడంతో పాటు ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుందని తెలిపారు. సీనియర్ వైద్యురాలు డాక్టర్ రాజ రాజేశ్వరి మాట్లాడుతూ ఒత్తిడి తగ్గాలంటే ప్రతి వ్యక్తి పాజిటీవ్ దృక్పథం, ఉత్తమ ఆలోచనా విధానం, సమాజ సేవ భావన, సహనం, సమన్వయం సహకార దృక్పథం కలిగి ఉండాలని కోరారు. మానసిక వైద్యురాలు డాక్టర్ అపూర్వ మాట్లాడుతూ మానసిక సమస్యలతో బాధపడుతున్న వారు ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని చెప్పారు. మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించి బాధితులకు చికిత్స, కౌన్సిలింగ్‌లను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. మానసిక వైద్యులు డాక్టర్ యాస్మిన్, డాక్టర్ లక్ష్మీలు మాట్లాడారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

చంద్రబాబు సహకరిస్తే నిజాలు బయటకొస్తాయి

విశాలాంధ్ర-మంగళగిరి : టీడీపీ నేతలు ప్రతి చిన్న విషయాన్ని రాద్ధాంతం చేస్తూ సానుభూతి పొందాలని చూస్తున్నారని హోంమంత్రి తానేటి వనిత అన్నారు. మంగళగిరి పట్టణంలోని ఏపీ ఎస్పీ 6వ బెటాలియన్‌లో జరిగిన 21వ బ్యాచ్ కెనైన్(పోలీస్ జాగిలం), హ్యాండలర్స్ పాసింగ్ అవుట్ పరేడ్‌లో పాల్గొన్న ఆమె మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు సీఐడీ అధికారులకు సహకరిస్తే నిజాలు తప్పకుండా బయటకు వస్తాయన్నారు. చంద్రబాబు అవి నీతి ఆరోపణల్లో గ్రావిటీ ఉంది కాబట్టే బెయిల్ రావడం లేదని అన్నారు. చంద్రబాబు అవినీతి చేయలేదనే మాట ఎక్కడా టీడీపీ నేతల నోటి నుంచి రావడం లేదన్నారు. మంత్రి రోజాపై విమర్శలు సరికాదన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు ఎటువంటి ఎజెండా లేదని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఎవరు ఎంత మందితో కలిసి వచ్చినా మళ్లీ జగనన్ననే ముఖ్యమంత్రి అవుతారని స్పష్టం చేశారు.

శ్రీ లక్ష్మీనరసింహాస్వామి దేవాలయంలో పూజలు

విశాలాంధ్ర-మంగళగిరి : టీడీపీ అధినేత నారా చంద్ర బాబునాయుడిపై మోపిన నిందలు తొలగి నిర్దోషిగా బయటకు రావాలని, ఆయన సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు పూజలు నిర్వహించారు. మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ లక్ష్మీనరసింహా స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ కార్యదర్శి నల్లగొండ పరమేశ్వరరావు గుడి చుట్టూ మోకాళ్ళపై ప్రదక్షిణలు చేశారు. చంద్రబాబు త్వరగా విడుదలవ్వాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అవినీతి ఇంటింటికి తీసుకెళ్తాం

విశాలాంధ్ర-మంగళగిరి : దుర్మార్గపు వైసీపీ పాలనను అంతముదించేందుకు గ్రామ గ్రామానికి వెళ్లి ప్రజా వ్యతిరేక విధానాన్ని వివరించి ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటామని మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య అన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్ట్ అక్రమం అని, స్కిల్ స్కీమ్ ఏమి జరిగింది. దాంట్లో ఎంతమంది శిక్షణపొంది ఉద్యోగాలు పొందారనేది ప్రతి ఇంటికి వెళ్లి వివరిస్తామన్నారు. అవినీతి అక్రమాలకు కేరాఫ్‌గా మారిన జగన్ రెడ్డి నీతికి నిజాయితీకి నిలువుటద్దమైన చంద్రబాబు నాయుడుపై అవినీతి మరకలు అంటించేందుకు తప్పుడు కేసులు బనాయించి అక్రమ అరెస్టులు చేయించారని దుయ్యబట్టారు. స్కిల్ డెవలప్‌మెంట్, ఇన్నర్ రింగ్ రోడ్, ఫైబర్ గ్రిడ్ అంటూ ఒక దాని తర్వాత మరో కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. దళితుడిని చంపి డోర్ డెలివరి చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంబాబుకు బెయిల్ ఇప్పించి బయటకు తెచ్చారన్నారు. చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసుల్లో ఒకటి నిరూపించలేరన్నారు.ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదని ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటామని వ్యాఖ్యనించారు.

దోపిడీ దొంగల బీభత్సం

విశాలాంధ్ర-మేడికొండూరు : భీమినేనివారిపాలెం గ్రామంలో మంగళవారం దోపిడీ దొంగలు బీభత్సం సృష్టించారు. గుంటూరు సత్తెనపల్లి ప్రధాన రహదారి పక్కన ఉన్న కేతినేని అంజమ్మ ఇంట్లో చొరబడి 15 సవర్ల బంగా రంతో పాటు రూ.10 వేల నగదు దోచుకెళ్లారు. బాధితుల కథనం ప్రకారం భీమినేనివారిపాలెం గ్రామానికి చెందిన కేతినేని అంజమ్మ తన కుమార్తె శ్రీదేవి ఇద్దరూ గేదెల పాడిద్వారా జీవనం సాగిస్తున్నారు. ఇటీవల కుమార్తె శ్రీదేవి వేరే గ్రామానికి వెళ్ళగా అంజమ్మ తన తల్లి అయిన తేళ్ల హైమావతి ఇంటిలో తోడు కోసం తెచ్చుకుంది. మంగళవారం మధ్యాహ్నం అంజమ్మ తమ పాడిగేదల మేపు కోసం వెళుతూ తల్లి హైమావతికి ఇంటి జాగ్రత్తలు అప్పజెప్పి వెళ్ళింది. అంజమ్మ తిరిగి సాయంత్రం 5 గంటలకు ఇంటికి రాగా ఇంట్లో తల్లి తలకు బలమైన గాయమై స్పృహ కోల్పోయి ఉండటాన్ని గుర్తించి ఇంట్లో పరిశీలించగా దొంగతనం జరిగినట్లు గుర్తించింది. ఇంట్లో ఉన్న 15 సవర్ల బంగారంతో పాటు రూ.10 వేల నగదు దోచుకెళ్లినట్లు వాపోయింది. జరిగిన విషయంపై మేడికొండూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా సంఘటన స్థలాన్ని పరిశీలించిన సీఐ కె.వాసుతోపాటు ఎస్సై మధు పవన్ తమ సిబ్బందితో సంఘటన స్థలాన్ని పరిశీలించి క్లూస్ టీమ్‌కు సమాచారం అందించారు. మేడికొండూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హ్యాకతోన్‌లో కిట్స్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-వట్టిచెరుకూరు : మండల పరిధి వింజనంపాడు వద్ద గల కిట్స్ కళాశాలలో సీఎస్‌సీ డేటా సైన్స్ విభాగంలో 3వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాతీయస్థాయిలో ఆల్ రౌండ్ ఫౌండేషన్ అనే బ్లాక్ చైన్ ప్రాధాన్యత గల కంపెనీ నిర్వహించిన జాతీయస్థాయి హ్యాకతోన్‌లో వివిధ ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన 175 టీమ్‌లు పోటీపడగా, అందులో ఫైనల్ రౌండ్‌కి 29 అర్హత సాధించాయని, వాటిలో 4 టీంలు కిట్స్ కళాశాల విద్యార్థులు ఉన్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.బాబు తెలియజేశారు. జాతీయస్థాయిలో గొప్ప ప్రతిభ చూపిస్తూ కళాశాలకు జాతీయ స్థాయి గుర్తింపు ఆపాదిస్తున్న కళాశాల విద్యార్థులను ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు ప్రశంసిస్తూ, తమ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు. పరిశ్రమలకు కావాల్సిన ఆధునిక టెక్నాలజీని తమ కళాశాలలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.బాబు, డైరెక్టర్ కె.హరిబాబు, సీఎస్‌సీ విభాగాధిపతి డాక్టర్ పి.భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు విడుదల చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వాల్సిన పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఛాంద్‌బాషా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఏపీ జీఈఎ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చాంద్‌బాషా మాట్లాడారు. 2023, జులై 1న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నందు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం సెప్టెంబర్ 30వ తేదీ లోపు పెండింగ్ బకాయిలు చెల్లిస్తామని పేర్కొన్నట్లు ఆయన చెప్పారు. నేటి వరకు కూడా ఆ దిశగా ప్రభుత్వం ఎటువంటి బకాయిలు చెల్లించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఏపీ జీఈఎ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ కరిముల్లా, షాఖాదరి, నగరశాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, నగరశాఖ ఉపాధ్యక్షులు రాధాకృష్ణ, సంయుక్త కార్యదర్శి కనకారావు, నాగభూషణం, ఓపీఎస్ సాధన సమితి కన్వీనర్ నాగరాజు పాల్గొన్నారు.

CHANGE OF NAME

We, **BETHAMCHERLA CHANDRA SEKHAR** and **BETHAMCHERLA RAJANI** parents of **BETHAMCHERLA NIHYA SREE** (old name) 17 years old minor daughter, R/o. D.No.7-16-272/8, Sai Baba Temple Street, Sree Nagar 7/5 Lane, Guntur - 522002, Guntur District, Andhra Pradesh, have changed our daughter's name to **BETHAMCHERLA NITHYA SREE.** Hereafter our daughter's name is known as **BETHAMCHERLA NITHYA SREE.**

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

వంకాయలపాడులో సురక్ష వైద్య శిబిరం

విశాలాంధ్ర-యడ్లపాడు: మండలంలోని వంకాయలపాడు గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. శిబిరాన్ని ఎంపీపీ పిడతల ఝాన్సీసాగర్ ప్రారంభించగా, వంకాయలపాడు సర్పంచ్ వడ్డేపల్లి నరసింహరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు సహకరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి హాజరై శిబిరంలోని స్టాల్స్‌ను, వైద్యాధికారులు, సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా అంధత్వ నివారణ శాఖ అధికారి భువనేశ్వరి, స్థానిక ఎంపీడీవో వై హనుమారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు బుల్లియ, షేక్ ఖాదర్ బాషా, పాఠశాల కమిటీ చైర్మన్ ఖాదర్ మస్తాన్, పంచాయతీ కార్యదర్శి సాంబశివరావు ,సిహెచ్ఓ పున్నారావు, ఏసీడీపీఓ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు గైర్హాజరు కాకుండా చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-శావల్యాపురం : విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు ప్రతిరోజూ హాజరయ్యేలా ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంఈవో మద్దిగుంట్ల సాంబశివరావు అన్నారు. మండలంలోని మతుకుమల్లి ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలలో సాధారణ వార్షిక తనిఖీలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులు, విద్యార్థుల సామర్థ్యాలు, ఉపాధ్యాయుల బోధన తీరు, మధ్యాహ్న భోజనం, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. ఎంఈవో సాంబశివరావు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల హాజరు తక్కువగా ఉందని, పాఠశాలకు హాజరుకాని విద్యార్థుల ఇంటికి సమాచారం పంపి కారణం తెలుసుకోవాలని, వారి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు సెలవు పెట్టకుండా చూడాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారిని తీర్చిదిద్దాలన్నారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు ప్రతిరోజూ పౌష్టికాహారం అందించేలా హెచ్‌ఎంలు పర్యవేక్షణ చేయాలన్నారు. ఎంఈవో-2 లలితాకుమారి, హెచ్‌ఎం గాయత్రి, ఉపాధ్యాయని కళ్యాణి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ త్రివిక్రమ్ పాల్గొన్నారు.

విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామంలో మంగళవారం విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ ఏర్పాటు చేశారు. గుడ్ షెఫర్డ్ సిస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మహిళా కార్యదర్శి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొని మహిళల ప్రొటెక్షన్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. బాల కార్మిక చట్టాన్ని అమలుపరిచే విధంగా ప్రతిఒక్కరూ బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పవన్ గుడ్ షవర్ సిస్టర్ టీం, సచివాలయం సిబ్బంది, గ్రేస్ అమ్మ, రాజేష్, అమర్, కె.నర్సమ్మ, వజ్రం, శివలీల, ఎం.ఉదయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర-అమరావతి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం అమరావతి మండల పరిధిలోని నరుకుళ్ళపాడు గ్రామంలోని ప్రతి వార్డులో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ పాల్గొని పరిసరాలు పరిశుభ్రతతో పాటు గ్రామాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ఆశా వర్కర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రతి ఇంటిని సర్వే నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అమరావతి మండల ప్రజా పరిషత్ అధికారిని పి.ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

తెలుగు యువత ఆధ్వర్యంలో జలదీక్ష

విశాలాంధ్ర-సత్తెనపల్లి : నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ... జగన్ ప్రభుత్వం పోయి..చంద్రన్న పరిపాలన రావాలి..చంద్రబాబుకి న్యాయం జరగాలని నినాదాలు చేస్తూ జలదీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో.రాష్ట్ర తెలుగు యువత.అధికార ప్రతినిధి వక్కంటి అజయ్ కుమార్, తెలుగు యువత అధ్యక్షులు చిన్నబోయిన రాఘవ యాదవ్, పల్నాడు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు నాగం కార్తీక్, పార్లమెంటు, పల్నాడు జిల్లా తెలుగు యువత కార్యదర్శి జోరిగే శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు పచ్చ సుధీర్, టౌన్ తెలుగు యువత అధ్యక్షులు ప్రకాష్, పార్లమెంటు ఉపాధ్యక్షుడు గన్నమనేని శ్రీనివాసరావు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండారు నాగరాజు, మారెళ్ళ స్వామి, వలిజింక లోకేశ్వరం, షేక్ రఫీ, దేవతి శివప్రసాద్, యోహాను, రమేష్ తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్కూల్ ఆటలకు క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర-సత్తెనపల్లి : ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గుడిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అండర్-14, అండర్-17 బాల, బాలికల సెపక్ తక్రా జిల్లా జట్ల ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలకు సెలక్షన్ కమిటీ సభ్యులుగా లాకు పిచ్చయ్య, బి.అనిల్ దత్త నాయక్, జె.రమణమ్మ, కె.సునీత, కె.శశికళ వ్యవహరించారు. ఎంపికయిన క్రీడాకారులు ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో త్వరలో జరగబోయే 67వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోకా సోమనాథ్, కె.వెంకట్రావు, వ్యాయామ ఉపాధ్యాయులు సీహెచ్.సుధారాణి, ఎం.నరసింహారావు, బి. తులసిరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి నుంచి ప్రశంసాపత్రం

విశాలాంధ్ర-రెంటచింతల : స్థానిక వైఆర్ఎస్ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న జనంగుల గోపిచందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నుంచి ప్రశంసాపత్రం మంగళవారం వచ్చింది. జులై 10న జరిగిన పరీక్షా పే చర్చ కార్యక్రమంలో గోపిచంద్ పాల్గొన్నారు. యోగాపై నిర్వహించిన పలు ప్రశ్నలకు ఆన్‌లైన్ ద్వారా సమాధానాలు పంపాడు. అందుకు అభినందనలు తెలియజేస్తూ పత్రం పంపినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొత్త చంద్రశేఖరరావు వెల్లడించారు. ఉపాధ్యాయుడు పల్చూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉజ్వల భవిష్యత్‌కు 'భవిత' కేంద్రాలు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : మానసిక దివ్యాంగులకు ప్రభుత్వ అధీనంలో నడుస్తున్న 'భవిత' కేంద్రాలు వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్నాయని ప్యానల్ న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం పట్టణంలోని వెంగళరెడ్డి నగర్‌లో ఉన్న భవిత కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ డి.నాగ వెంకటలక్ష్మి సూచనల మేరకు ఆయన సందర్శించినట్లు చెప్పారు. ప్రపంచ మానసిక వికలాంగుల దినోత్సవం సందర్భంగా భవిత కేంద్రాన్ని సందర్శించి అక్కడ అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. భవిత కేంద్రం ఇన్‌ఛార్జ్ విజయ కుమారి, పారా లీగల్ వాలంటీర్ షేక్ ముబారక్, ఎంపీపీఎస్‌వీఆర్ నగర్ హెచ్‌ఎం. కె.రిబ్కా, తెలుగు ఉపాధ్యాయురాలు పి.శివజ్యోతి పాల్గొన్నారు.

తెలంగాణ మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ ఎస్.ఈ.బి సిబ్బంది మంగళవారం నిర్వహించిన దాడిలో వినుకొండ టౌన్‌లోని బస్ స్టాండ్ ఎదురుగ గల ఒక మొబైల్ షాప్‌లో అక్రమంగా మద్యం అమ్ముతున్న బి.రామకృష్ణను అదుపులో తీసుకొని 9 మద్యం ఫుల్ సీసాలును స్వాధీనం చేసుకున్నారు. ఎస్.ఈ.బి ఇన్స్పెక్టర్ ఆర్ విజయ భాస్కర్ రావు, సబ్ ఇన్స్పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

సెప్టెంబర్ జీతాలు చెల్లించాలి : ఎస్టీయూ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: అక్టోబరు నెల 10వ తేదీ దాటినా ఇంతవరకు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు జీతాలు, పెన్షన్లు అందకపోవడం దారుణమని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని జీతాలు చెల్లించాలని ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి కే కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. స్థానిక ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ విధానం పట్ల విచారం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. 11వ పీఆర్‌సీ బకాయిలు, గత 4ఏళ్ల డీఏ ఏరియర్స్, గత రెండు ఏళ్లుగా పెండింగ్‌లో వున్న ఎరండ్ లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ సంవత్సరాల తరబడి ఇవ్వకపోవడం వలన ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులు అసహనానికి గురౌతున్నారని వివరించారు. ఉద్యోగస్తులకు రావలసిన బకాయిలు అన్నీ సెప్టెంబరు నెలాఖరు కల్లా పూర్తి చేస్తామని రాష్ట్ర మంత్రుల కమిటి ఇచ్చిన హామి నెరవేర్చలేదని అన్నారు. ఈ దసరా పండుగకు ప్రకటించిన డీఏకు జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రమోషన్లు పొందిన ఉపాధ్యాయులకు 4 నెలలైనా కొంత మందికి ఇంకా జీతాలు అందకపోవడం విడ్డూరంగా ఉందని, తక్షణమే జీతాలు రావలసిన బకాయిలు చెల్లించి ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక వర్గాల్లో ఉన్న నైరాశ్యాన్ని తొలగించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్ పక్షాన డిమాండ్ చేస్తుందన్నారు. గతంలో పండుగ కానుకగా డీఏనో, సరండర్ లీవో తీసుకునే రోజులు పోయి జీతం కోసం ఎదురు చూసే రోజులు వచ్చాయన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, సీనియర్ నాయకులు చావలి మల్లేశ్వర రావు, పట్టణ అధ్యక్షుడు మేకల కోటేశ్వరరావు, కార్యదర్శి షేక్ జమీర్ బాషా, జయప్రకాష్, సామ్లా నాయక్. జి కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

అబద్ధాల్లో జగన్‌కు డాక్టరేట్ ఇవ్వాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: సీఎం జగన్ అలవోకగా అబద్ధాలు చెబుతున్నారని.. అబద్ధాలను కూడా అలవోకగా, అనర్గళంగా చెప్పడంలో ఆరితేరిన జగన్‌కు డాక్టరేట్ ఇవ్వాలని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఎద్దేవా చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 28వ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్తిపాటి దీక్షలో కూర్చున్నారు. సాయంత్రం దీక్ష ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడారు. చంద్రబాబును 32రోజులుగా అక్రమ నిర్బంధంలో ఉంచారని, పైగా ఈ కేసులో గవర్నర్ ముందస్తు అవసరం లేదన్నారని.. అదే విషయాన్ని ఇన్ని రోజులుగా కోర్టుల్లో వాదిస్తూ కేసును వాయిదాల మీద వాయిదాలు వేస్తున్నారని.. అలాంటిప్పుడు ఉన్నట్లుండి సీఐడీ చీఫ్, అడ్వొకేట్ జనరల్ గవర్నర్‌తో భేటీ వెనక రహస్యాలు వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. జగన్ ఇకనైనా తన నాటకాలు కట్టిబెట్టి చంద్రబాబు అక్రమ అరెస్టు వెనక దాగిన కుట్రలను బయపెట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రం, కేంద్ర దర్యాప్తు సంస్థలపై నెపం నెట్టి తప్పించుకునే ప్రయత్నాలు మాని చేసిన తప్పులు ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు.

పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పథకాల అమలు

విశాలాంధ్ర-రెంటచింతల : పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని పల్నాడు జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం మిట్టగుడిపాడు గ్రామంలో మొదటి రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమనికి విచ్చేసిన పీఆర్కేకు పెద్ద సంఖ్యలో మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పీఆర్కే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని స్వయంగా తెలుసుకోవడమే కాక తక్షణ పరిష్కారం దిశగా అడుగులు వేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలోని అన్ని వర్గాలకు(పార్టీలతో సంబంధం లేకుండా) అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని తెలిపారు.

ఎమ్మెల్యే వెంట జడ్పీ ఉపాధ్యక్షుడు శొంఠిరెడ్డి నర్సిరెడ్డి, మోర్తల ఉమామహేశ్వర రెడ్డి, దాసరి చౌడేశ్వరి, గొట్టం బ్రహ్మారెడ్డి, గొట్టం వెంకటేశ్వర రెడ్డి, గొట్టం భాస్కర్ రెడ్డి, సోము శివారెడ్డి, వట్టి వెంకటేశ్వర రెడ్డి, ఓర్సు కాశయ్య, ఉప్పు మల్లయ్య, మాచవరపు మరియదాసు, దూదేకుల బడే పండు, అన్నవరపు శ్రీను, దేరంగుల వీరాస్వామి, తురకా శ్రీను, పమ్మి సీతారామిరెడ్డి, నవులూరి భాస్కర్ రెడ్డి, పాముల సంపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు బయటకు రావాలంటూ పూజలు

విశాలాంధ్ర-దుర్గి : మండల కేంద్రమైన దుర్గిలో టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మాచర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి పిలుపు మేరకు చంద్రబాబుపై ఎలాంటి కేసులు లేకుండా బయటకు రావాలని కోరుతూ దుర్గి మండల తెలుగు దేశం పార్టీ శ్రేణులు మంగళవారం కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు గుడి, మసీదు, చర్చిలకు వెళ్ళి ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేశారు. న్యాయ స్థా నం ద్వారా బైయిల్ రావాలని కొవ్వొత్తులు వెలిగించి మౌనం పాటించారు.

చంద్రబాబుపై మోపిన అసత్య ఆరోపణలకు నిరసన తెలుపుతూ సత్యమేవ జయతే' అన్న నినాదాలకి ప్రతీకగా న్యాయశాఖ నుండి తీర్పు రావాలని ప్రత్యేక ప్రార్థనలు జరిపించారు. కార్యక్రమంలో పగడాల చెన్నకే శవరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మేకల దాసు, సూరే వెంటేశ్వర్లు, ఆకుల చెన్నయ్య, వంక్కమల్ల కోటేశ్వరరావు, ఆంజనేయులు, అమర్, ఎస్ శ్రీను, సుబ్బారావు, మేకల రాముడు, శెట్టిపల్లి నర్సింహారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-దుర్గి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ జి.రమేష్ కుమార్, ఎంపీడీఓ కె.సమతావాణి అన్నారు. మండల పరిధిలోని పోలేపల్లి గ్రామ సచివాలయం వద్ద మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో పాల్గొని మాట్లాడారు.

అనారోగ్యంతో ఏ ఒక్కరూ బాధపడ కూడదనే, వారికి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా వైద్యం అందించాలని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చారని వారు అన్నారు. మెడికల్ ఆఫీసర్. డాక్టర్ నాగరాజు, స్పెషలిస్ట్ వైద్యులు విచ్చేసి రోగులకు పరీక్షలు నిర్వహించి అవసరమున్న వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దేశం శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ నామసాని ఆంజనేయులు, అంగన్వాడీ సూపర్ వైజర్ నాగేంద్రమ్మ, పెద్దలు వెంకటరెడ్డి, సెక్రటరీ అంబారావు, ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

బాబు విడుదల కావాలని ప్రార్థనలు

విశాలాంధ్ర-రెంటచింతల : తెదేపా అధినేత చంద్రబాబు నాయుడుపై వైకాపా ప్రభుత్వం చేస్తున్న కుట్రల నుంచి విముక్తి కలిగి కడిగిన ముత్యంలా బయటకు రావాలని ఆకాంక్షిస్తూ మంగళవారం మండల కేంద్రమైన రెంటచింతలలో టీడీపీ దళిత విభాగం నాయకులు ప్రాచీన లూథరన్ క్రీస్తు దేవాలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం మాచర్ల నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మామిడి రవి మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి అక్రమాలు పెరిగిపోయాయని, కక్షపూరితంగా ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపే సంప్రదాయాలకు వైకాపా ప్రభుత్వం తెరతీసిందని దుయ్యబట్టారు. అందరూ కలిసి వైకాపా ప్రభుత్వానికి చరమగీతం పాడాలన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కింద వేలాది మంది యువతకు శిక్షణ ఇప్పించి ఉపాధి కల్పించిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. ప్రార్థనల్లో తెదేపా మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేగల జ్ఞానయ్య, దేగల థామస్, దేగల జేమ్స్, రమేష్ ,యోహాన్, అన్నారావు, సిల్వరాజ్, మామిడి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదల కోసం సర్వమత ప్రార్థనలు

విశాలాంధ్ర-నరసరావుపేట : నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు, జనసేన ఇన్‌ఛార్జ్ సయ్యద్ జిలాని ఆధ్వర్యంలో చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆయన త్వరగా విడుదల కావాలని కోరుతూ మంగళవారం సర్వమత ప్రార్థనలు చేశారు. పట్టణంలో జరిగిన ఈ ప్రార్థనా కార్యక్రమంలో ముందుగా ముస్లిం ఆచారం ప్రకారం నమాజు చేసి తరువాత క్రిస్టియన్ ఆచారం ప్రకారం బైబిల్‌లోని కొన్ని వాక్యాలను చదివి ప్రార్థనలు చేశారు. చివరగా హిందూ ఆచారం ప్రకారం కలియుగ దైవం వెంకన్న తండ్రిని గోవింద నామాలతో స్తుతించి చంద్రబాబు క్షేమంగా త్వరగా విడుదల కావాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

మునమాకలో జగనన్న సురక్ష వైద్యశిబిరం

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలో మునమాక గ్రామంలో మంగళవారం రొంపిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జగనన్న సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరాన్ని సర్పంచ్ షేక్ ఆసిఫూన్, ఎంపీటీసీ గుండాల నాగమణి ప్రారంభించారు. ఈ వైద్యశిబిరమును పల్నాడు జిల్లా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.గీతాంజలి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగపద్మజ, తహాశీల్దార్ జి.అంకారావు పర్యవేక్షించారు. జ్వరము, జలుబు, దగ్గు వంటి సాధారణ వ్యాధులకు, ఇతర వ్యాధులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితముగా మందులు పంపిణీ చేశారు. మొత్తం 364 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో 169 మంది పురుషులకు, 195 మంది స్త్రీలకు, 52 మందికి పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ కిషోర్, వేణు, వైద్యాధికారులు డాక్టర్ జగన్ నరసింహారెడ్డి, డాక్టర్ రేవతి వైద్యసేవలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జాన్ సైదా, వైసీపీ ఎస్సీ సెల్ మండల కన్వీనర్ గుండాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదల కోరుతూ పూజలు

విశాలాంధ్ర-పెదకూరపాడు : టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు జైలు నుంచి త్వరగా విడుదల కావాలని కోరుతూ నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులోని గంగా పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో పెదకూరపాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ సూచనల మేరకు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు తొలగిపోవాలని మోకాళ్లపై కూర్చొని వినూత్న రీతిలో ప్రార్థనలు చేశారు. పల్నాడు జిల్లా తెలుగు మహిళ కార్యదర్శి వేగుంట రాణి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం కక్షపూరిత కుట్రతో చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గ చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో సరిపూడి కృష్ణకుమారి, చెన్నుపాటి సుధారాణి, కోంద్రు పద్మలత, ముంతాజ్, నాదెండ్ల కల్పన, గుమ్మడి పుష్పలత, భాష్యం ఆంజనేయులు, బెల్లంకొండ రాంగోపాల్‌రావు, మక్కెన సాగర్, నెల్లూరి మల్లికార్జున్, వెల్లలచెరువు సురేష్, జాగర్లముడి రఘు, కొరంపల్లి నరేంద్ర, మాగులూరి కృష్ణారావు, కూరపాటి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే సెప్టెంబర్ జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : అక్టోబర్ 10వ తేదీ వచ్చినప్పటికీ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు జీతాలు, పెన్షన్లు అందకపోవడం విచారకరమని ఎస్‌టీయూ ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్‌ఎం సుభాని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పీఆర్‌సీ బకాయిలు, డీఏ బకాయిలు, సంవత్సరాల తరబడి ఇవ్వకపోవడం వలన ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు అసహనానికి గురౌతున్నారన్నారు. ఉద్యోగస్తులకు రావాల్సిన బకాయిలు సెప్టెంబరు నెలాఖరికి పూర్తి చేస్తామని మంత్రుల కమిటీ ఇచ్చిన హామీ విస్మరించారన్నారు. దసరా పండుగకు ప్రకటించిన డీఏకు జీఓ విడుదల చేయాలని, ప్రమోషన్లు పొందిన ఉపాధ్యాయులకు 4 నెలలైనా కొంతమందికి జీతాలు అందకపోవడం విడ్డూరంగా ఉందని ఆగ్రహం వ్యక్తంచేశారు. తక్షణమే జీతాలు రావలసిన బకాయిలు చెల్లించి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాల్లో ఉన్న నైరాశ్యాన్ని తొలగించాలని సుభాని కోరారు.

భూగర్భ జలాల వృద్ధికి ఇంకుడు గుంతల నిర్మాణం

విశాలాంధ్ర-శావల్యాపురం : రూఫ్ హార్వెస్టింగ్ సిస్టం ద్వారా గ్రామాలలోని ప్రభుత్వ భవనాలు, పాఠశాలలపై పడిన వర్షపునీరు వృధా కాకుండా భూమిలోకి ఇంకిపోయేలా చేసి భూగర్భ జలాలను వృద్ధి చేసేందుకే ప్రభుత్వం ఇంకుడు గుంతల నిర్మాణాలను చేపట్టిందని డ్వామా పీడీ గంగవరపు జోసఫ్ కుమార్ అన్నారు. మండలంలోని కొత్తలూరు ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన ఇంకుడు గుంత నిర్మాణాన్ని ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో 31 ఇంకుడు గుంతలను నిర్మించేందుకు ప్రభుత్వం లక్ష్యంగా కేటాయించగా ప్రస్తుతం 8 ఇంకుడు గుంతల నిర్మాణాలు పూర్తయ్యాయని, పదిరోజుల వ్యవధిలో మరో 12 ఇంకుడుగుంతలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మిగిలిన 11 ఇంకుడు గుంతల నిర్మాణాలకు స్థలాలు అన్వేషిస్తున్నట్లు తెలిపారు. ఇంకుడు గుంతల నిర్మాణాలలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, నాణ్యమైన ఇసుక, సిమెంటు వినియోగించాలని, ప్రభుత్వం కేటాయించిన సమయం లోపు నిర్మాణాలు పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య, ఏపీవో కటారపు రామారావు, టీఏ బేబీరోజ పాల్గొన్నారు.

సంచలన ఫలితాల దిశగా ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-చిలకలూరిపేట: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సంచలన ఫలితాల దిశగా దూసుకుపోతున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. ఈ నెల 9వ తేదీ వరకు అంటే తొలి పది రోజుల్లో ఏకంగా 13.7 లక్షల ఓపీ సేవలు నమోదయ్యాయని పేర్కొన్నారు. చిలకలూరిపేటలోని పురుషోత్తమ పట్టణంలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి మంత్రి హాజరై ఓపీ సేవలను పరిశీలించారు. పంపిణీ చేస్తున్న మందులను తనిఖీ చేశారు. మంత్రి మాట్లాడుతూ తొలి పది రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఏకంగా 4041 వైద్య శిబిరాలు నిర్వహించామని చెప్పారు. ఇప్పటివరకు 34వేల మంది రోగులకు మెరుగైన వైద్యం అవసరం ఉందని గుర్తించి పెద్ద ఆస్పత్రులకు ఈ శిబిరాల నుంచి సిఫారుసు చేశారని పేర్కొన్నారు. వీరందరికీ ఎంత ఖర్చయినా ఆరోగ్యశ్రీ కింద ప్రభుత్వం ఉచితంగా వైద్యం అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదల కావాలని పూజలు

విశాలాంధ్ర-వినుకొండ: టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంల బయటకు రావాలని మంగళవారం వినుకొండలోని గుంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినుకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగు మహిళలు 101 కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం గర్వించే నేత నారా చంద్రబాబు నాయుడుని జైలులో పెట్టాలనే కక్ష్య తప్ప ఆయన అరెస్టుకు ఎలాంటి కారణాలు, ఆధారాలు లేవన్నారు. లక్షకోట్ల రూపాయల అవినీతితో ఆనాడే ఉమ్మడి రాష్ట్రాన్ని దోచేసి 16 నెలలు జైలులో ఉన్న వ్యక్తి వై.ఎస్ జగన్ అరాచక విధానాలను విమర్శించారు. చంద్రబాబును వెంటనే విడుదల చెయ్యాలని డిమాండ్ చేసారు. ఈ పూజ కార్యక్రమంలో పి.వి.సురేష్ బాబు, పోట్లూరి సైదారావు, పఠాన్ ఆయుబ్ ఖాన్. సౌదగర్ జాని బాష, పత్తి పూర్ణచంద్రరావు, మోతమర్రు నరసింహారావు, పెమ్మసాని నాగేశ్వరరావు, గట్టుపల్లి శ్రినువసరావు, గోరంట్ల హనుమంతురావు, అల్లా మన్నయ్య, పువ్వాడ కృష్ణ, మహిళలు పాల్గొన్నారు.

బాబు విడుదల కావాలని మసీద్‌లో ప్రార్థనలు

విశాలాంధ్ర-వినుకొండ: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల కావాలని మంగళవారం వినుకొండలోని మోతి మసీదు వద్ద దువా కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా రాష్ట్ర టిడిపి కార్యదర్శి షమీం ఖాన్ మరియు రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి సౌదగర్ జాని బాష మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ రెడ్డి చేస్తున్న అవినీతి ,అక్రమాలు, దోపిడీలను ఎత్తి చూపినందుకు చంద్రబాబు నాయుడు పై తప్పుడు కేసులు బనాయించి అక్రమ అరెస్టులు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగుల్లో నైపుణ్యతను కల్పించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నాడు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా లక్షలాదిమంది నిరుద్యోగులకు నైపుణ్యతను కల్పించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తే జగన్ రెడ్డి రాజకీయ కక్షతో అరెస్టులు చేయటం దుర్మార్గమని అన్నారు. ఇటువంటి దుర్మార్గాలకు ప్రజలు త్వరలో గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పట్టణ టిడిపి అధ్యక్షులు పఠాన్ ఆయుబ్ ఖాన్, అజీజ్. దస్తగిరి, ఇంజన్ కరిముల్లా. అలీ, యూత్ జాని, టి.ఎన్.ఎస్.ఎఫ్ కరిముల్లా. 11 వార్డ్ ఖాసి, 1 వార్డ్ ఖాసిం, ఎస్.హెచ్ నురుల్లా ఖాన్, బాజీ, జవహర్ లాల్. షరీఫ్, పలువురు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు కోసం చర్చిలో ప్రార్థనలు

విశాలాంధ్ర-వినుకొండ: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు విడుదల కావాలని మంగళవారం వినుకొండలోని ఇమ్మానియేలు తెలుగు బాప్టిస్ట్ చర్చ్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి ఎస్సి నాయకులు పల్లమీసల దాసయ్య మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ ద్వారా రాష్ట్రంలో 2 లక్షల 13 వేల మందికి శిక్షణ ఇప్పించి 72 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించిన చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడం దుర్మార్గమని అన్నారు. ఇటువంటి అక్రమ అరెస్టులకు భయపడేది లేదని టిడిపి అధినేతను బేషరతుగా విడుదల చేసేంతవరకు టిడిపి శ్రేణులు శాంతియుతంగా పోరాటాలు చేస్తూనే ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ టిడిపి నాయకులు పూండ్ల నరసింహారావు, రాంబాబు, మురికిపూడి నాసరయ్య గుర్రం రాజేష్, దాసు కత్తి జాను, బాబి, తదితరులు పాల్గొన్నారు.

అపహరణకు గురైన సెల్‌ఫోన్ అప్పగింత

విశాలాంధ్ర-శావల్యాపురం : మండల కేంద్రమైన శావల్యాపురం సెంటర్‌లో పది రోజుల క్రితం అపహరణకు గురైన సెల్ ఫోన్‌ని దొంగిలించిన వ్యక్తి నుంచి రికవరీ చేసి బాధితునికి అప్పగించినట్లు ఎస్ఐ తిరుపతిరావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువైన వస్తువులతో ప్రజలు బయటకు వచ్చినపుడు అప్రమత్తంగా మెలగాలని, అవాంఛనీయ ఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, ఇతరులు వస్తువులు దొరికితే పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని తెలిపారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి

విశాలాంధ్ర-ఈపూరు : ప్రతిఒక్కరూ ఆరోగ్య పరీక్షలు చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండల కేంద్రమైన ముప్పాళ్ళ సచివాలయ పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం భరోసా కల్పిస్తుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వైద్య పరీక్షలు, చికిత్స పూర్తిగా ఉచితమని తెలిపారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా అందరికీ మొదట ఇంటింటికి వెళ్లి వైద్య సిబ్బంది ప్రతిఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, తరువాత క్యాంపు కూడా ఏర్పాటు చేస్తారన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలకు ఏం చేశారో చెప్పకుండా గత ఆరు నెలలుగా వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని, వ్యక్తిగత దూషణలతో అధికారంలోకి వస్తామనే భ్రమలో టీడీపీ నేతలు ఉన్నారన్నారు. మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ నిరుపేదలకు ఉచితంగా సేవలు అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్ర భవనాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడా నికి రైతులకు సరైన సూచనలు సహకారాలు అందించడానికి రైతు భరోసా కేంద్రాలు తోడ్పడతాయని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, మండల వైసీపీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య పరిరక్షణకు వైద్య సేవలు

విశాలాంధ్ర-బెల్లంకొండ : పేదల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అనేక వైద్య సేవలు అందిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి వెంకటరెడ్డి తెలిపారు. మండలంలోని నాగిరెడ్డి పాలెం గ్రామంలో విజ్‌డమ్ స్కూలు నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ గంగిరెడ్డి హనుమాయమ్మ, ప్రతాప్ రెడ్డి ప్రారంబించారు. వైద్య శిబిరంలో జనరల్ సర్జన్ రాజేష్, స్త్రీ ప్రసూతి వైద్యురాలు అనిలారెడ్డి, జనరల్ షాహన్ సుల్తానా, క్యాంపు ఇన్‌ఛార్జ్ చంద్రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాదికారి కేవి కోటేశ్వరరావు 568 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో చంద్రాజుపాలెం పీహెచ్‌సి సూపర్‌వైజర్లు ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశ వర్కర్లు, ఎంపీహెచ్‌ఏలు వైద్య సేవలు అందించారు.

అభివృద్ధి పనులపై చర్చకు సిద్ధమా: ఎంపీపీ



విశాలాంధ్ర-శావల్యాపురం: బొల్లా బ్రహ్మనాయుడు సారధ్యంలో మండలంలో జరిగిన అభివృద్ధి పనులపై ప్రతిపక్షాలు సమయం, ప్రదేశం నిర్ణయించి చెబితే తామే వస్తామని, లేదంటే మండల పరిషత్ సమావేశ మందిరం వద్దకు వచ్చినా సరే చర్చకు తాము సిద్ధమని ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్ సవాల్ విశిరారు. మండలంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎంపిపి మాట్లాడుతూ మండలంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సహకారంతో గత నాలుగు సంవత్సరాల కాలంలో గ్రామాలలో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ ఎన్నో అభివృద్ధి పనులను చేశామని, ఇంకా జరగవలసిన పనులు శరవేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. ప్రతిపక్షాలు కళ్ళుండి కబోధిలా తయారయ్యారని ఎద్దేవా చేశారు. ఈపూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం తీసుకొచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. ప్రతిపక్షాలకు మండలంలో జరిగిన అభివృద్ధి కనిపించట్లేదా అన్నారు. మండలంలో నూతనంగా 11 సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్లు నిర్మాణం చేయడం అభివృద్ధి కాదా, అంతర్గత రోడ్ల నిర్మాణం, రైతులు పొలాలకు వెళ్లే రహదారులను గ్రావెల్‌తో అభివృద్ధి చేయడం, రైతులు పండించిన పంట నిల్వ చేసుకొనుటకు శీతల గిడ్డంగి నిర్మాణము, మల్టీపర్పస్ గిడ్డంగుల నిర్మాణాలు అభివృద్ధి కాదా అని అన్నారు. ప్రజలకు అవసరమైన సేవలను ప్రజలకు దగ్గర చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని, అలాగే ఆరోగ్య ఆంధ్ర చేయుటకు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు ఇంటి వద్దనే అనేక రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నారని, అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యం సేవలు అందజేస్తున్నామని తెలిపారు. సమావేశంలో వైస్ ఎంపీపీ చెన్నంశెట్టి రంగారావు పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి, వినుకొండ కోర్టులో

ఓ.ఎస్.నెం.218/2022

బిట్వీన్:
మీసాల యోహాను - వాది
&
1. వజ్రాల పాండురంగా రెడ్డి,
2. వజ్రాల వెంకటరెడ్డి
3. వజ్రాల సుబ్బారెడ్డి,
4. వజ్రాల మహేష్ రెడ్డి - ప్రతివాదులు

నోటీసు

పై నెంబరు దావాలోని 4వ ప్రతివాది అయిన వజ్రాల మహేష్ రెడ్డికి శ్రీకోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందువలన శ్రీకోర్టు వారు పేపరు ద్వారా నోటీసు ప్రకటించు కొనుటకు గాని శ్రీకోర్టు వారు నోటీసు నిమిత్తము. ది.04-11-2023 తేదికి వాయిదా వేసియున్నారు. కాన నీవు వాయిదా రోజున అనగా ది.04-11-2023 వ తేదిన ఉదయం గం॥10-00 ని॥ లకు నీవు స్వయముగా గాని, న్యాయవాది ద్వారా గాని కోర్టుయందు హాజరై నీకున్న అక్షేపణలను తెలియజేయవలసినదిగా నిన్ను కోరడమైనది. లేనియెడల శ్రీకోర్టు వారు పరోక్షముగా తీర్మానించబడునని ఇందు మూలముగా నీకు తెలియజేయడమైది.

వాయిదా: 04-11-2023
(శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

పి.జె.లూకా, వాది తరపు అడ్వకేటు
వినుకొండ-522647.
సెల్.నెం.9703975179
వినుకొండ, తేది. 11-10-2023

విశాలాంధ్ర

బాపట్ల జిల్లా

అక్రమ కేసులకు భయపడేది లేదు

విశాలాంధ్ర-అద్దంకి: జగన్‌రెడ్డి అక్రమ కేసులకు భయపడేది లేదని, ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఓటమి భయంతోనే సీఎం జగన్ వ్యవస్థల్ని అడ్డుపెట్టుకొని చంద్రబాబుపై అక్రమ కేసులతో రాజకీయ కక్ష సాధిస్తున్నారు. టీడీపీ హయాంలో 6లక్షల కోట్లు అవినీతి జరిగిందంటూ సీఎం జగన్ సహా వైసీపీ నేతలంతా నోరునెత్తి బాదుకున్నారని, కానీ అధికారంలోకి నిరూపించలేకపోయారన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ ఏర్పాటు చేశారని, కానీ .జగన్ రాజకీయకక్షతో దాన్ని నిర్వీర్యం చేసి యువతకు ఉపాధి లేకుండా చేశారన్నారు. తెలుగుదేశంపార్టీకి సంక్షోభాలు కొత్తకాదని, ఎంత అణచాలని చూస్తే అంతకుఅంత ఎగిసిపడతామన్నారు.

క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-పర్చూరు: యువత క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై ఎన్‌సీ ప్రసాద్ తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ యువకులకు అధిక మొత్తంలో నగదు సంపాదించే విధంగా ఆశలు రేకెత్తించేలా క్రికెట్ బెట్టింగులు నిర్వహిస్తూ అమాయకులను మోసం చేస్తే చట్టరిత్యా శిక్షార్హులని తెలిపారు. ప్రపంచ కప్ క్రికెట్ జరుగుతున్నందున పోలీసులు నిఘాపెట్టి విస్తృతంగా తనిఖీలు జరుగుతాయని, బెట్టింగులకు పాల్పడిన వారిపై సస్పెక్టు షీట్లు నమోదు చేస్తామని ఎస్సై ప్రసాద్ హెచ్చరించారు.

రాయితీపై శనగ విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-పర్చూరు: రైతులకు ఆర్బీకేల ద్వారా శనగ విత్తనాలను 40 శాతం రాయితీపై అందిస్తామని మండల వ్యవసాయ అధికారి రామ్మోహనరెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. బుధవారం నుండి రైతులు ఆర్బీకేలలో పేర్లు నమోదు చేసుకోవాలని, ఒక ఎకరానికి 40 కేజీలు చొప్పున గరిష్టంగా 200 కేజీల వరకు అందిస్తారని తెలిపారు. శనగలో జేజీ-11 రకం క్వింటా ధర రూ.8,100 అని, దానిలో రాయితీ పోను రూ.4,860 రైతులు చెల్లించాలని, అలాగే కాక్-2 రకం శనగల క్వింటా ధర రూ.14,050 ఉన్నదని, రాయితీ పోను 8,430 రైతులు చెల్లించాలని తెలిపారు. రైతులు రాయితీని సద్వినియోగం చేసుకోవాలని ఏఓ రామ్మోహనరెడ్డి తెలిపారు.

జీవిత లక్ష్యం సంతోషంగా జీవించడమే

విశాలాంధ్ర-అద్దంకి ; మానవ జీవిత లక్ష్యం సంతోషంగా జీవించడమేనని కెఆర్‌కె డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి,మోహనరావు అన్నారు. కెఆర్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం సంతోషకర జీవితం అనే అంశంపై ఓరియంటేషన్ కార్యక్రమం జరిగింది. ప్రిన్సిపాల్ మోహనరావు మాట్లాడుతూ ఆనందం-విలువలు కలిసి మెలిసి ఉంటాయని,ఆనందం అనుభూతి కలిగిన వారికి మిగతా సంపదలన్నీ ధూళివలె అనిపిస్తాయన్నారు..కళాశాల లెక్చరర్ డా,జాన్ సుకుమార్ ఐక్యరాజ్యసమితి రూపొందించిన మానవ సంతోష సూచిని గురించి విపులంగా చర్చించారు.కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాబు నిర్దోషిగా బయటకు రావాలని పూజలు

విశాలాంధ్ర-అద్దంకి; తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ కేసుల నుండి నిర్దోషిగా బయటకు రావాలని కోరుతూ పట్టణ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో నేతలు మంగళవారం స్దానిక మాధవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆరోగ్య సురక్ష సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-అద్దంకి; జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య పేద ప్రజలను కోరారు.మంగళవారం జె,పంగులూరు మండలం చందలూరు గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో కృష్ణచైతన్య పాల్గొని మాట్లాడారు.కార్యక్రమంలో గ్రామస్థులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.అంగన్వాడి కార్యకర్తలు పౌష్టికాహార నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు.

ఈవీఎంల భద్రతకు గోదాం పరిశీలన

విశాలాంధ్ర - వేమూరు : రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వేమూరు నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎంలను భద్రపరిచేందుకు స్థానిక మార్కెట్ యార్డ్‌లోని గోదాములను నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మోహన్రావు, తాసిల్దార్ నాగరాజరావులు పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మోహన్ రావు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఈవీఎంలు జిల్లా కేంద్రానికి వచ్చాయని నియోజకవర్గం వారీగా ఆయా నియోజకవర్గాల్లో భద్రపరిచేందుకు ప్రభుత్వ గోదాముల్లో ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఈవీఎంల భద్రపరిచేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు.

మనోవికాస కేంద్రం సందర్శించిన జడ్జి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : స్థానిక విఠల్ నగర్ లో ఉన్న చైతన్య మనో వికాస కేంద్రంను చీరాల సీనియర్ సివిల్ జడ్జి సుధామోహన్ సందర్శించారు. అక్కడ ఉన్న మానసిక వికలాంగులకు బిస్కట్లు, చాకోలెట్లు పంపిణీ చేశారు. వారితో ముచ్చటించారు. అనంతరం కేంద్ర నిర్వాహకులను మానసిక వికలాంగుల అవసరాలు తీరుస్తూ, సంరక్షిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నిర్వాహకులు వెంకన్న బాబు, సిబ్బంది, అడ్వకేట్లు గౌరవ రమేష్ బాబు, లాయర్లు తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో కుల జనగణన నిర్వహించాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రాష్ట్రంలో కుల జనగణన తక్షణమే నిర్వహించాలని సమాజవాది పార్టీ జిల్లా అధ్యక్షుడు మేదా శ్రీనివాస రావు తెలిపారు. పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో మంగళవారం ములాయంసింగ్‌యాదవ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మేధా మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో చేపట్టినట్లు ఆంధ్రాలో కూడా జరగాలన్నారు. మహిళా రిజర్వేషన్లలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల ఉప కోట, కుల జన గణన అమలు అనే అంశాలు అమలు చేయాలన్నారు. రిటైర్డ్ టీచర్ బహుజన నాయకుడు గద్దం ఏలియా మాట్లాడుతూ మహిళలకు అధిక ప్రధాన్యాత ఇచ్చే విధంగా అందరం సంయుక్తంగా కృషి చేయాలన్నారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు మాట్లాడుతూ బహుజనులు కలిస్తేనే రాజ్యాధికారం సాధికారత సులువు అవుతుందని పేర్కొన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి గంగయ్య మధు బొట్టు యాదవ్, పాశం వెంకటేశ్వర్లు, వీసీకే పార్టీ జిల్లా అధ్యక్షులు రేగుల గద్ద చంద్రశేఖర్ పాల్గొన్నారు.

విద్యుత్తు భారాలపై ఇంటింటా ప్రచారం

- 15న ప్రజా బ్యాలెట్ నిర్వహిస్తాం
- వామపక్ష నాయకులు

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై మోపుతున్న విద్యుత్ భారంపై వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసి ప్రజా పోరాటాలు నిర్వహించడానికి వామపక్షాల ఆధ్వర్యంలో ఈనెల 9 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటా ప్రచారం జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, సీపీఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మేకల ప్రసాద్ పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యాలయంలో మంగళవారం వామపక్షాల ఆధ్వర్యంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సింగరకొండ మట్లాడుతూ ప్రజలపై విద్యుత్తు భారాలు మోపటాన్ని నిరసిస్తూ ఈనెల 9 నుంచి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర వామపక్ష పార్టీలు సీపీఐ. సీపీఎం, సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీలు ఆధ్వర్యంలో కరపత్రాల ద్వారా పాలకులు చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. కరపత్రాలు పంపిణీ వార్డుల్లో బహిరంగ సభలు జరిపి ప్రజల పడుతున్న బాధలను వివరిస్తూ త్వరలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెబుతామన్నారు. విద్యుత్ ఛార్జీలు ప్రతి నెల క్రమక్రమంగా పెరగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏకమై విద్యుత్ దోపిడీ సాగిస్తున్నాయని తెలిపారు. ఎన్నికల ముందు విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని 200 యూనిట్లు వరకు అందరికీ ఉచిత విద్యుత్తు ఇస్తామని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మాట ఇచ్చి నమ్మకద్రోహం చేశారన్నారు. చార్జీలు పెంపు ట్రూఆఫ్ చార్జీలు సర్దుబాటు చార్జీలు విద్యుత్ సుంకం ఫిక్స్ చార్జీలు కస్టమర్ చార్జీలు సర్ చార్జీలు ఇలా రకరకాల పేర్లతో ప్రజలను కొల్లగొడుతున్నారన్నారు. రైతుల ఉచిత విద్యుత్తుకు ఎస్సీ ఎస్టీ వృత్తిదారులకు ఇస్తున్న రాయితీలుకు కోత పెడుతున్నారని తెలిపారు. సీపీఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య మట్లాడుతూ వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు బిగించి రానున్న కాలంలో సబ్సిడీ ఎత్తివేయాలని ఆలోచిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో రెండు కోట్ల విద్యుత్ వినియోగదారులకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టడానికి టెండర్లు పిలిచారని అధాని పలు కార్పొరేట్లకు కాంట్రాక్టను కట్ట బెడుతున్నారని ఆయన విమర్శించారు. సీపీఐ ఎమ్ ఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు మేకల ప్రసాద్ స్మార్ట్ మీటర్లు రైతులు వినియోగదారుల పాలిట ఉరితాడులుగా మారాయన్నారు. ముందుగానే విద్యుత్ బిల్లులు చెల్లించే ప్రీపెయిడ్ విధానం ప్రవేశపెడుతున్నారని తెలిపారు. విద్యుత్ సవరణ బిల్లు 9 నుంచి 15 వరకు కరెంటు భారాలపై ఇంటింటా ప్రచారం15న విద్యుత్ భారాలపై ప్రజా బ్యాలెట్ నిర్వహిస్తాం అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా నాయకులు మామిడి బత్తుల అశోక్ సీపీఎం జిల్లా నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో ఇంటింటికీ వైద్యం : కలెక్టర్

విశాలాంధ్ర - చీరాల : పేదలందరికి మెరుగైన వైద్యం ఉచితంగా అందించడానికే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. ఈపురుపాలెం గ్రామ పంచాయతీలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం కలెక్టర్ రంజిత్ భాష పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రంజిత్ బాషా మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలను అందించాలనే ధృఢ సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తుందని ఆరోగ్యమైన సమాజం నిర్మించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందని అన్నారు. అనారోగ్యంతో బాధపడే వారందరికీ ఉచితంగా ప్రభుత్వం వైద్యసేవలు అందిస్తుందని, వైద్యంతోపాటు ప్రజల అవసరాల మేరకు ఔషధాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. చిన్నారులు, వృద్ధులలో కంటి లోపాలు నివారిస్తున్నామని, గర్భిణీలలో పోషణ లోపం నివారించడం,ఆరోగ్యకరమైన శిశువుల జననానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఆరోగ్యంపై ప్రజలందరికీ అవగాహన ఉండేలా పలు కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుందని, ముందస్తుగా ప్రజల ఆరోగ్యంపై ఏఎన్ఎమ్ లు,ఆశా కార్యకర్తలు, వాలంటీర్ల సహాయంతో ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముందుగా వైద్య శిబిరాల ఏర్పాటు కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాప్ పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకుని,ప్రజల పేర్ల నమోదు ప్రక్రియ,కేర్ షీట్ల వినియోగం,డాక్టర్ల పరిశీలన, వైద్య పరీక్షల కౌంటర్లు, ఔషధాల కౌంటర్లు,ఇ.సి.జి, కంటివైద్య పరీక్షల కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్,మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు,జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారిణి డా.ఎస్ విజయమ్మ,మండల అధికారి షేక్ అబ్దుల్ సత్తార్,తహశీల్దార్ ప్రభాకర్, ఎమ్ పిడిఓ నేతాజి, వైద్య అధికారిణి డా శ్రీదేవి పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికీ సంపూర్ణ ఆరోగ్యం అందుతుందని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. మండలంలోని మంతెనవారిపాలెం గ్రామం లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం అయన ప్రారంభించారు. తొలుత అంగన్వాడీ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్‌లోని పౌష్టికాహార పదార్థాలు రుచి చూసి అభినందించారు. పౌష్టికాహారం మనకు నిత్యం దొరికే మునగాకు, తోటకూర, బచ్చలికూర ఆకు కూరలతో చేస్తామని కోనకు వివరించారు. అనంతరం కోన మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్ ప్రారంభించారన్నారు. పేదల ఆరోగ్య సంరక్షణ విషయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు మరో సువర్ణాధ్యాయమని చెప్పారు. ప్రతి పేదవాడు అనారోగ్యం కారణంగా అప్పులు పాలు కాకూడదనే ఉద్దేశంతో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని అమల్లోకి తెచ్చారన్నారు. ఆయన తనయుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అయిన ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత బలోపేతం చేశారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంతెనవారిపాలెంలో తొమ్మిదన్నర కోట్లతో అబివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్డిఓ సువర్తమ్మ, ఎంపీడీఓ శేషమాంబ,వైద్యులు లీలా కాంత్, అంగన్వాడీ సూపర్ వైజర్ రాధ, మండల కన్వీనర్ లీలా శ్రీనివాసరెడ్డి,మండల ఉపాధ్యక్షులు రామ రాజు, కృపానందం, సర్పంచ్ ,లక్కు%శీ%రాజు ఆదిలక్ష్మి వెంకటపతిరాజు, నాయకులు దేవేందర్ రాజు,సుబ్బారావు,ప్రసన్న రాజు, సీతయ్య, రాజేష్,సర్పంచ్‌లు వెంకటేశ్వర రెడ్డి, మాధవరావు, సిబ్బంది నాగేశ్వరరావు, జానీ తదితరులు పాల్గొన్నారు.

టెంపుల్ టౌన్‌గా బాపట్ల : కోన

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : టెంపుల్ టౌన్‌గా బాపట్ల పట్టణాన్ని చూడబోతున్నామని ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. ఆయన గృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రూ. 3.40 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయన్నారు. పట్టణంలో పురాతన ప్రసిద్ధిగాంచిన శ్రీగంగాపార్వతిసమేత శ్రీసోమేశ్వరస్వామి దేవాలయాన్ని కోటి రూపాయలతో అధునీకరణ చేస్తున్నామన్నారు. సూర్యలంకరోడ్డులోని శ్రీసువర్చలసమేత ప్రపత్యాంజనేయస్వామి దేవాలయం అభివృద్ధి పనులు కోటి రూపాయలతో తూర్పు సత్రంలో అపరకర్మలు కోసం కోటి 10 లక్షలతో అత్యాధునిక వసతులతో భవననిర్మాణం జరుగుతుందన్నారు. వీటికి సంబంధించిన నిధులు మంజూరు చేసేందుకు కృషి చేసిన దేవదాయశాఖ మంత్రి, జిల్లా ఇంచార్జీ మంత్రి కొట్టు సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చేందుకు భక్తులు, ప్రజలు ఉత్సాహంగా ముందుకొస్తున్నారన్నారు. ఈ సమావేశంలో పట్టణపార్టీ అధ్యక్షులు కాగిత బాబు, సీనియర్ నాయకులు చేజర్ల నారాయణరెడ్డి, జోగి రాజా, వెంకట్రావు, చల్లా రామయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల చెంతకే వైద్య సేవలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల చెంతకే మెరుగైన వైద్య సేవలు వచ్చాయని వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు, జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు. మండలంలోని అముదాలపల్లి గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తహశీల్దార్ కె.నెహ్రూ బాబు అధ్యక్షతన వారు ప్రారంభించి మాట్లాడారు. పేదల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్ ప్రారంభించారన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోను అనారోగ్యం భారిన పడ కూడదనే ఉద్దేశంతో ఇప్పుడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సీఎం జగన్ అమల్లోకి తెచ్చారని చెప్పారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం అంగన్వాడీలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించి వంట కాలను రుచి చూశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సురక్ష మండల ప్రత్యేక అధికారి చంద్ర శేఖర్, ఎంఈఓ శేషు గోపాలం ఎంపీటీసీ నాజర్ ఖాన్, సర్పంచి నర్రా వెంకాయమ్మ, ప్రత్యేక వైద్యులు గోపీనాథ్, అఖిల్, నిఖిల్, ప్రణవి, వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వేగవంతంగా పక్కా గృహాల నిర్మాణం

విశాలాంధ్ర - వేటపాలెం : జగనన్న కాలనీలలోని లబ్ధిదారులు పక్కా గృహాలను వేగంగా నిర్మించుకుంటున్నారని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెంలోని జగనన్న కాలనీని మంగళవారం ఆయన పరిశీలించారు. కాలనీలో ఆయన పర్యటించారు. మౌలిక వసతుల కల్పనపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 12వ తేదీన ఒకేసారి జగనన్న కాలనీలోని 210 గృహాలు ప్రారంభం కానున్నాయని చెప్పారు. జగనన్న కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. జిల్లాలో 30 వేల పక్కా గృహాలు నిర్మించాలని లక్ష్యంతో యంత్రాంగం ప్రణాళిక రూపొందించుకుందన్నారు. ఇప్పటివరకు 11 వేల గృహాలు జిల్లాలో పూర్తయ్యాయని మిగిలిన 20వేల గృహాల నిర్మాణ పనులు వివిధ దశలలో ఉన్నాయని వివరించారు. ఈనెల 12వ తేదీన కాకినాడలోని సామర్లకోటలో ముఖ్యమంత్రి జగనన్న కాలనీని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అదే రోజు జిల్లాకు ఒకటి చొప్పున జగనన్న కాలనీలను ప్రారంభించాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అందులో భాగంగా వేటపాలెం మండలం చల్లారెడ్డి పాలెంలోని జగనన్న కాలనీని ఎంపిక చేసామన్నారు. 210 గృహాల నిర్మాణాలు పూర్తి కాగా, మిగిలిన మరో 70 గృహాలు నెల రోజుల్లో పూర్తి కానున్నాయన్నారు. చల్లారెడ్డి పాలెంలోని గృహాలకు ఇంకుడు గుంతలు నిర్మాణం పూర్తయ్యాయన్నారు. ఆయన వెంట గృహ నిర్మాణ శాఖ పిడి ప్రసాద్, డ్వామా పిడి వై శంకర్ నాయక్, డి ఆర్ డి ఏ పి డి అర్జున్ రావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ బనహర్, పిఆర్ఎస్ఈ హరే రామ కృష్ణ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పని తీరు ఎలా ఉందో పరిశీలించి ఓటేయండి

విశాలాంధ్ర - చీరాల : గత ప్రభుత్వహయాంలో పాలకుల పనితీరు ఎలా ఉంది జగనన్న ప్రభుత్వంలో పాలకుల తీరు ఎలా ఉందో ప్రజలు ఆలోచించి రాబోయే ఎన్నికలలో ఓటు వేయాలని వైస్సార్‌సీపీ ఇంచార్జి కరణం వెంకటేష్ అన్నారు.చీరాల మునిసిపల్ ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో జగనన్న మళ్ళీ ఎందుకు రావాలి కార్యక్రమన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్సార్‌సీపీ ఇంచార్జి కరణం వెంకటేష్ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ఎటువంటి కక్ష సాధింపు చర్యలు లేవని,కుల మత పార్టీ విభేదాలు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. నియోజకవర్గంలో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం వైస్సార్‌సీపీ ప్రభుత్వామని, పరిపాలన ప్రజల వద్దకు తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బోనిగల జైసన్ బాబు,పార్టీ చీరాల టౌన్ అధ్యక్షులు కొండ్రు బాబ్జి,గుంటూరు మాధవరావు,కౌన్సిలర్లు,వార్డు ఇంచార్జ్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి జగన్ అవసరం లేదు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రాష్ట్రానికి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి అవసరం ఏమిలేదని టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జి ఎంఎం కొండయ్య అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని, ఉపాధి అవకాశాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒక్క అవకాశం అని ప్రజలను అడిగి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అరాచక పాలన తో ప్రత్యర్థులను అరెస్టు చేసి వికృత చేష్టలకు పాల్పడుతున్న జగన్ చేష్టలను ప్రజలు గమనిస్తున్నారని తెలుసుకోవాలన్నారు. రానున్నది తెదేపా ప్రభుత్వమేనని తెలిపారు. తమ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై ఆధారాలు చూపకుండా, వ్యవస్థలను మేనేజ్ చేసి జైలులో ఉంచడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. . ప్రజాక్షేత్రంలో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ రాజకీయ కక్ష సాధింపు చర్యలను గురించి వివరించి చైతన్య పరుస్తామన్నారు. చంద్రబాబు నాయుడు జైలు నుండి విడుదల కోసం నియోజకవర్గంలోని గుడి, చర్చి, మసీదులలో ప్రత్యేక పూజలు, ప్రార్ధనలు నిర్వహించారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

బెట్టింగ్‌లకు పాల్పడితే బెండు తీస్తాం: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో ఎవరైన బెట్టింగ్‌లకు పాల్పడితే బెండు తీస్తామని ఎస్పీ వకుల్‌జిందాల్ హెచ్చరించారు. జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలో నెలవారీ నేర సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఎస్పీ పిపిటి ద్వారా కేసులను తెరపై ప్రదర్శించి కేసులలో దర్యాప్తు సమీక్షించి, దర్యాప్తు వేగవంతంగా నిర్వహించేందుకు సూచనలు చేశారు. అదేవిధంగా గ్రేవ్ కేసులు, ఫోక్సో కేసులు, మహిళా సంబంధిత కేసులలో, 174 సీఆర్పీ కేసులలో భౌతిక సాక్ష్యాధారాలు, నిపుణుల నివేదికలు, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని కేసుల దర్యాప్తు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం దేశంలో ఐసీసీ వన్డే క్రికెట్ ప్రపంచ కప్ జరుగుతున్న తరుణంలో క్రికెట్ బెట్టింగ్ ముఠాలు అమాయక ప్రజలకు సులువుగా అధిక డబ్బు వస్తుందని ఆశ చూపి వారిని బెట్టింగ్‌లకు అలవాటు చేసే అవకాశం ఉందన్నారు. వారి మాయలో పడి యువత బెట్టింగ్ ఊబిలో కూరుకుపోతున్నారని బెట్టింగ్ ముఠాలపై నిఘా ఉంచాలన్నారు. రౌడీలు, సస్పెక్ట్ లపై నిరంతరం నిఘా ఉంచాలని నేరాలకు పాల్పడకుండా ముందస్తుగా బైండోవర్ చేయాలన్నారు. జిల్లాలోకి గంజాయి, డ్రగ్స్ ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో దాదాపుగా నాటు సారాను పూర్తిస్థాయిలో అరికట్టడం జరిగిందన్నారు. కేసుల దర్యాప్తులో, ప్రధానమైన కేసులలో నిందితులకు జైలు శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకున్న చీరాల రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి.సోమ శేఖర్, చీరాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ.మల్లికార్జున రావు, చీరాల రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బి.శ్రీనివాసరా వులను, ఐటీ కోర్, డి.సి.ఆర్.బి విభాగాలలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డి.సురేష్, శివ ప్రసాద్ కానిస్టేబుల్‌లను జిల్లా ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. సమావేశంలో అడిషనల్ ఎస్పి పి.మహేష్, బాపట్ల, చీరాల, రేపల్లె డీఎస్పీలు టి.వెంకటేశ్వర్లు, ఎస్.ప్రసాద్ రావు, టి.మురళీకృష్ణ , ఎస్సీ-ఎస్టీ సెల్ డిఎస్పి ఏ.వి రమణ, ఏ.ఆర్ డి.ఎస్.పి ఎం.డి.హెచ్ ప్రేమ్ కుమార్, డి.ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ , డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ పి. బాల మురళీకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరాకు ఆధునికీకరణ

విశాలాంధ్ర - రేపల్లె : కేంద్ర ప్రభుత్వ సబ్సిడీతో విద్యుత్తు లైన్లను ఆధునీకరణ చేపట్టినట్లు జిల్లా విద్యుత్ శాఖాధికారి (ఎస్ఈ) మురళీ కృష్ణ తెలిపారు. విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రీ వ్యాంపుడు డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (అర్డిఎఫ్ఎఫ్) పథకం ద్వారా 33 కె.వి లైన్లు రెండు, 11 కె.వి లైన్లు రెండు వేస్తున్నట్లు తెలిపారు. పాత విద్యుత్ లైన్లకు అనుసంధానంగా ఈ లైన్లు వేయటం జరుగుతుందని తెలిపారు. పట్టణంలోని ఇసుకపల్లి 130 కెవి సబ్ స్టేషన్ నుండి పేటేరు సబ్ స్టేషన్ కు ఒక లైను, మండలంలోని పోటుమేరక సబ్ స్టేషన్ వరకు మరొక విద్యుత్ లైన్ మంజూరు అయినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫార్మర్లు ఆధునీకరణ చెయ్యటం ద్వారా నాణ్యమైన విద్యుత్ వినియోగదారుల కు అందించటం జరుగుతుందన్నారు. ఆయనతో పాటు విద్యుత్ శాఖ ఏడిఏ భాస్కరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు కోసం ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - యద్దనపూడి : టీడీపీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసినందున గన్నవరం గ్రామంలో అంకమ్మ తల్లి, పోలేరమ్మ తల్లి, దేవాలయాలలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చంద్రబాబు ఆరోగ్యం సక్రమంగా ఉండి కడిగిన ముత్యంలా బయటికి రావాలని అమ్మవార్లను కోరినట్లు తెలిపారు. శాసనసభ్యులు ఏలూరు సాంబశివరావు పిలుపుమేరకు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నల్లపనేని రంగయ్య చౌదరి పర్యవేక్షణలో గ్రామ మాజీ సర్పంచ్ నల్లపనేని వీరమ్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో దూళిపాళ్ల బుల్లెమ్మాయి, సోమేపల్లి రత్నకుమారి, చెన్నుపాటి రాజేశ్వరి, మేడూరి రమాదేవి, ధూళిపాళ్ల రామేశ్వరమ్మ, గోరంట్ల జయకుమారి, చెరుకూరి రత్నకుమారి తెలుగుదేశం పార్టీ నాయకులు చెరుకూరి నరసింహారావు, సోమేపల్లి బాబు ,ధూళిపాళ్ల కుమార్ స్వామి, కొల్లా పిచ్చయ్య, దేవగిరి అబ్బిరెడ్డి, చెరుకూరి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

వరిలో ఆకు ముడుత నివారణ చర్యలు

విశాలాంధ్ర - వేమూరు : వరి పొలాల్లో ఆకుముడత ఎర్ర నల్లి, నాము తెగుళ్ళ నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా వనరుల కేంద్రం డిఆర్సి అధికారి ఆర్.విజయ్ బాబు సూచించారు. మంగళవారం మండలంలోని కుచెళ్ళపాడు, కాకర్లమూడి గ్రామాల్లో వరి పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తెగుళ్ల నివారణకు చర్యలు గూర్చి వివరించారు. నాము ఆకు ముడత తెగుళ్ల నివారణకు ఇంటెక్సాక్లి 100 గ్రాముల ద్రావణాన్ని ఇమామిక్సన్ బెంజిమెట్ 100 గ్రాములు కలిపి పిచికారి చేయాలన్నారు. అదేవిధంగా రైతులు ఈ క్రాఫ్ బుకింగ్, ఈ కేవైసీ 100 శాతం పూర్తిచేయాలని రైతులకు సూచించారు. ఆయనతోపాటు సిబ్బంది ఉన్నారు.

ఆరోగ్య సురక్షతో ప్రజల ఆరోగ్యానికి రక్ష

విశాలాంధ్ర - బల్లికురవ : జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజల ఆరోగ్యానికి రక్ష అని జిల్లా రైతు అధ్యక్షులు సంతమాగులూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల పేరయ్య అన్నారు.మంగళవారం మండల పరిధిలోని నక్కబొక్కలపాడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పేరయ్య మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా మారుమూల గ్రామాల్లో సైతం ప్రజల గడప వద్దకే మెరుగైన వైద్య సేవలు అందించాలనదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులు,పిల్లలు,యువతీ,యువకులు ఇలా ప్రతి ఒక్కరికి ఆరోగ్య అవసరాలను గుర్తించి వాటిని పరిష్కరించేలా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. గ్రామ సర్పంచి దూళిపాళ్ల బుల్లిరామయ్య మాట్లాడుతూ దేశ చరిత్రలో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తు ప్రజల ఇంటి వద్దనే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంపీడీవో సిహెచ్ కృష్ణ,పంచాయతీ కార్యదర్శి సీతామహాలక్ష్మి మండల వైద్య అధికారులు రమీజ్ అహ్మద్, సౌజన్య, భారతి,సచివాలయ సిబ్బంది,గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

దళిత ఆదివాసి ఎజెండాను ప్రాధాన్యతగా చేయాలి

విశాలాంధ్ర - బాపట్ల : అన్ని రాజకీయ పార్టీలు రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో దళిత ఆదివాసి సంక్షేమ అభివృద్ధికి సంబంధించిన విషయాలతో మేనిఫెస్టోలలో ఎజెండాగా పొందుపరచుకొని దళిత ఆదివాసిలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర ప్రోగ్రాం మేనేజర్ చుక్క శామ్యూల్ అనిల్ కుమార్ కోరారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజినల్ కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన ఎన్జీవో హెూంలో దళిత ఆదివాసి మేనిఫెస్టో - 2024 జిల్లా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా అనీల్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 23శాతం పైగా జనాభాలు కలిగిన ఎస్సీ ఎస్టీ కులాలు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల్లో వివక్ష ఎదుర్కొంటున్నారన్నారు. అంటరానితన నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జి చార్వాక మాట్లాడుతూ అణగారిని వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి ఉద్దేశించిన నిధులు పథకాలను దళిత గిరిజనులకు అందేలాగున రాజకీయ పార్టీలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు టి.కృష్ణమోహన్, దళిత గిరిజన బడ్జెట్ వాచ్ జిల్లా చైర్మన్ దేవరపల్లి డేవిడ్ రాజు, దళిత మహాసభ నాయకురాలు ఆదే బుజ్జి, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాజారావు,పి ప్రసాద్ రావు, ఎస్సీ ఎస్టీ సచివాలయ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు పి విజయ్ కుమార్, జై భీమ్ పార్టీ అద్దంకి ఇంచార్జ్ పి ఏబేలు, డిబిఆర్‌సి ఏరియా కో-ఆర్డినేటర్లు పులిపాటి వీరయ్య, కె భగవాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

'ఆస్తులతో బాబురావుకు సంబంధం లేదు'

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : సీబీజెడ్ ఏబీఎం ఆస్తులతో దుడ్డు జాన్ ప్రసన్నబాబురావుకు ఎటువంటి సంబంధం లేదని జొన్నలగడ్డ సాధుహెర్బట్ తెలిపారు. సీబీజెడ్ చర్చి వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సాధు హెర్బట్ మాట్లాడుతూ సిబి జెడ్ చర్చి సభ్యత్వం పొందిన వారికి మాత్రమే అని ప్రతి క్రైస్తవులకు సంబంధించినది కాదన్నారు. క్రైస్తవుల మధ్య విభేదాలు చూపుతూ రెచ్చగొడితే ఊరుకునేది లేదన్నారు. షాపులు ఇచ్చి వాటిని నువ్వే ధ్వంసం చేయించడం ఎంతో హాస్యాస్పదంగా ఉందన్నారు. వేమావరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ మా మౌనాన్ని చేతగానితనంగా తీసుకుంటే నీ అవివేకం అన్నారు. ఏబీఎం సిబిజెడ్ చర్చి ఆస్తులను పరిరక్షించుకోవడానికి మేము ఉన్నామని కొత్తగా బయట నుండి మా అస్తులను పరిరక్షించాల్సిన అవసరం ఎవరికి లేదన్నారు. విభేదాలు చూపిస్తూ రెచ్చగొడితే కఠినమైన చర్యలు ఉంటాయని బాప్టిస్ట్ క్రిస్టియన్ ప్రాపర్టీస్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు హెచ్చరించారు. జొన్నలగడ్డ క్రిస్టఫర్, ప్రేమ్ చంద్, గద్దం మరియ దాసు, మాసిపోకు వేణు, బెజవాడ శేఖర్, అంబటి మరి దాసు పాల్గొన్నారు.